
# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

# ముచ్చట

**-వై.రుక్మిణీదేవి**



"పంకజం...ఓ పంకజం..." రాత్రంతా రెప్పవేయక నీరసంతో సోలిపోతున్న సువర్చలమ్మ గొంతు నూతి లోంచి వస్తున్నట్లు నీరసంగా ధ్వనించింది.

సోఫాలను డస్టింగ్ చేస్తున్న పంకజం "ఆ...ఆ...వస్తున్నానమ్మగారూ" అంటూ డస్టర్‌ని సోఫా పక్కన పడేసి పరుగు లాంటి నడకతో సువర్చలమ్మ గదిలోకి వచ్చింది పనిమనిషి పంకజం. మంచం దగ్గరకు వెళ్లి "పిలిచారా అమ్మగారూ!" అని అడిగింది.

ఎండిపోయిన పెదవుల్ని నాలుకతో తడుపుకుని "ఈవేళ...ఈవేళ నేను తలంటు పోసుకుంటానే" అన్నది సువర్చలమ్మ సన్నగా ఆయాసపడుతూ.

"ఇయ్యాల గురోరం కదండీ. తలంటోసుకుంటారా మీరు?" అబ్బురపడుతూ అడిగింది పంకజం. మామ్మగారు గురువారంనాడు ఎట్టి పరిస్థితుల్లోనూ తలంటు పోసుకోరన్న విషయం పంకజానికి తెలుసు.

"కాదే...ఇవేళ...ఇవేళ పోసుకోవాల్సిందే" నెమ్మదిగా చేయెత్తి తడుముకుంటూ అంది సువర్చలమ్మ.

మామ్మగారి మొహంలోకి వింతగా చూసింది పంకజం.

"రాత్రంతా నిదుర లేకుండా రెప్పవేయకుండా క్యాలెండర్‌కేసి చూస్తూనే వుండిపోయారుగందా. ఇట్టా డీలా పడిపోయి తలంటెట్టాపోసుకుంటారమ్మా?" అన్నది.

మంచంలో అటూ ఇటూ కదిలింది సువర్చలమ్మ.

"పోసుకోవాల్లేవే" అన్నది తల మెల్లగా ఆడిస్తూ.


"సరే ముందు మొగం కడుక్కుని, టిపినీ, పాలు అయ్యాక మందు వేసుకున్నాక అప్పుడు సూద్దాం" అంటూ మంచం కిందున్న ప్లాస్టిక్ టబ్‌ను ముందుకు లాగి బిందెలో నీళ్ళు కొన్ని దాంట్లోకి ఒంపి మగ్గులోకి కాసిని నీళ్లు తీసుకుని బ్రష్‌మీద పేస్టు అంటించి సువర్చలమ్మ చేతికి అందించింది.

"లెగవగల్రామామ్మగారూ? లాపోతే ఇటు మంచం అంచుకు జరిగి కడిగేసుకోండి" అంది.

"ఈ బ్రష్ పుచ్చుకో... నన్ను లేపు" అన్నది సువర్చలమ్మ.

చప్పున బ్రష్ తీసేసుకుని స్టూల్‌మీద పెట్టి సువర్చలమ్మ భుజాలు పుచ్చుకుని జాగ్రత్తగా లేపి కూర్చోబెట్టింది పంకజం. టబ్‌లోకి మొహం కడిగించి నేప్‌కిన్‌తో తుడిచి మళ్లీ దిండు మీదకి ఒరిగించి పడుకోబెట్టి "ఇడ్లీ తెత్తానుండండి" అంటూ కిచెన్‌లోకి వెళ్లింది.

## మరో మాధురి



పాకిస్తాన్ నటి మీరా బాలీవుడ్‌తో తనకంటూ స్థానం సంపాదించుకోవాలని భావిస్తోంది. ఓ బాలీవుడ్ చిత్రంలో సెక్సీగా నటించి అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసిన ఈ భామ మాధురీదీక్షిత్‌లా నటించాలనుకుంటోంది. అందుకే నేను ఆమె మాధురీ దీక్షిత్ సెక్రటరీతో మంతనాలు జరుపుతోంది. తాజాగా ఆమెని ఇప్పుడు పాకిస్తాన్ మాధురీదీక్షిత్ అంటున్నారు. ఇదిలా ఉంటే ఆమెకి మన బాలీవుడ్‌లో ఆఫర్లు బాగానే వస్తున్నాయట.




"శ్రీరామ...శ్రీరామ...జయజయ రామా" గొణుగుతూ నిస్త్రాణగా కళ్ళు మూసుకుంది సువర్చలమ్మ. రెండు నిముషాల్లో నెయ్యి, కొద్దిగా కారప్పొడి వేసుకుని ప్లేట్లో రెండు ఇడ్లీలు తెచ్చి "టిపినీ చేస్తేగానీ మీకు ఓపిక రాదు" అంటూ ప్లేటును స్టూల్‌మీద ఉంచి "లెగవండి" అని మళ్లీ సువర్చలమ్మ భుజాలు పుచ్చుకుని లేపి కూర్చోబెట్టింది.

"తినబుద్ధెయ్యడంలేదే" మొహం చిట్లించింది సువర్చలమ్మ.

"అట్టాగంటే ఎట్టాగమ్మా. ఎట్టాగోలా హితం చేసుకోవాలె. ఇంకా ఓపిక తగ్గిపోతే ఎట్టా సెప్పండి?" బ్రతిమాలినట్లు అంటూ చిన్న ఇడ్లీ ముక్క తుంపి దానికి నెయ్యి, కారం అద్ది సువర్చలమ్మ నోటికి అందించింది పంకజం.

బోసినోటితో చప్పరిస్తూ ఆ ముక్కను మింగింది సువర్చలమ్మ.

పంకజం మరో ముక్క అందించబోయింది.

"అబ్బ వద్దులేవే. పాలిచ్చేయ్" అంది.

"మామ్మగారూ... మెల్లగా యియ్యి తినేసి పాల్దాగి మందులేసుకున్నాంకే మీకు తలంటోసేది?" లాలిస్తూ అంది.

అయిష్టంగా నోరు తెరిచింది సువర్చలమ్మ.

"పాల మారకుండా నెమ్మదిగా తినండి"

సువర్చలమ్మ చేత ఆ రెండు ఇడ్లీ తినిపించడానికి ఇరవై నిముషాలు పట్టింది పంకజానికి. ఆఖరి ముక్క మింగుతుండగా పొలమారి ఉక్కిరిబిక్కిరైంది. మంచినీళ్ళు తాగించి, మాడుమీద తట్టి అంతా చేసాక అప్పుడు కాస్త కుదుటపడింది. పంకజం ఒళ్లంతా వణికిపోగా గుండె దడతో గోడకి చేరబడి నిల్చిపోయింది కొంతసేపు.

పంకజం వాలకం చూసి చిన్నగా నవ్వింది సువర్చలమ్మ.

"పోతానుకున్నావేంటే పిచ్చిదానా. నేను అంత తేలిగ్గా పోతానా?" అన్నది లోగొంతుకతో. గుండె దడగా వున్నదేమో మామగారి మాటలు విని పంకజం కళ్ళు తడి అయ్యాయి.

"మెల్లగా పాలు తాగేయండమ్మా తెత్తాను" అన్నది బిక్కుబిక్కుమంటూ.

"పట్టుకురా. ఆ చేత్తో.. ఆ చేత్తో తలంటుకి వేన్నీళ్ళు పెట్టిరా" రెప్పలార్చుతూ అన్నది సువర్చలమ్మ.

"ఇంత నీరసం మీద తలంటు ఎందుకమ్మా?" తల గోక్కుంటూ అన్నది పంకజం.

"అబ్బ పోసుకోవాలే. నీళ్లు పెట్టి రా పో" అంది విసుగ్గా.

పంకజం దీర్ఘంగా నిట్టూర్చి పాలు తేవడానికి వెళ్లింది.

పాలు తెచ్చి నెమ్మది నెమ్మదిగా తాగించడానికి దాదాపు ఇరవై నిముషాలు పట్టింది.

"నీళ్ళు ఈపాటికి కాగే ఉంటాయి" పాలు తాగాక అంది సువర్చలమ్మ.

"ఈ పూటకి ఒంటిమీదేస్కుని వూర్కోకూడదమ్మా" నసిగింది పంకజం.

పంకజం కేసి తలెత్తి చూసింది సువర్చలమ్మ. ఆ గుంట కళ్లల్లోని నిష్ఠూరత గమనించి గతుక్కుమని బుర్ర గోక్కుంది పంకజం.

"ఇవేళ తలంటుకోవాలే తల్లీ అంటే వినిపించుకోవేం?" తల చిరాగ్గా వూపుతూ అంది సువర్చలమ్మ.

"సరే ఉండండి. బాత్రూమ్‌లో అన్నీ పెట్టొత్తాను" బాత్రూంకేసి వెళ్లింది పంకజం. గోడకున్న క్యాలెండర్‌కేసి చూసింది సువర్చలమ్మ కళ్లకి చేయడ్డం పెట్టుకుని. మార్చి పదిహేడవ తారీకు. అందులో ఒకటి నాలుగు ఒకట్లుగానూ, ఏడు మూడేళ్ళుగానూ కన్పించగా 'మాయ చూపు. రాన్రానూ అధ్వాన్నమైపోతోంది" నిట్టూరుస్తూ అనుకుంది. మరో నలభై నిముషాల్లో మామ్మగారికి జాగ్రత్తగా తలంటుపోసి గదిలోకి తీసుకువచ్చి మంచంమీద కూర్చోబెట్టింది పంకజం. రోజువారీ కట్టుకునే చీర మడత విప్పుతుండగా "అది కాదే పంకజం. మొన్న ప్రతిమ తెచ్చిన కొత్త చీర ఇయ్యి" అన్న మామ్మగారి మొహంలోకి విస్తుపోతూ కళ్ళు విప్పార్చి చూసింది పంకజం. మామ్మగారిట్టా మాట్లాడతన్నా

రేంటియ్యేల?'' మనసులో అనుకుంది.

"కొత్త సీరి గట్టుకుంటారాండీ?'' ఒక రవికె కూడా వుంటుంది చూడు''

"అట్టాగే...అట్టాగే'' మామ్మగారి వేపు చూస్తూనే బీరువా తెరిచి చీరకోసం తడిమి మడతను ఇవతలికి తీసింది పంకజం.

"ఆ రవికె చివర డబ్బులు ముడేశా చూడు''

"చీరలోంచి రవికెను లాగి దులిపి చూసింది పంకజం.

ఒక చివరన నోట్లు మడతపెట్టి ఉన్నాయి.

"అది విప్పి లెక్కెట్టు'' అంది సువర్చలమ్మ.

'ఏంటియ్యాల మామ్మగారిట్టా మాటాడతన్నారు?' కంగారుగా అనుకుంటూ ముడి విప్పింది.

దాంట్లోంచి రెండు యాభై రూపాయల నోట్లు బైటపడ్డాయి.

"సరిగ్గా వంద ఉన్నాయా?''

"ఆ...ఇవిగోండి. రొండేబైలు'' నోట్లు మామ్మగారికివ్వబోయింది పంకజం.

"వొద్దొద్దు. అదీ ఇవాళ నీకిద్దామనే అట్టేపెట్టా తీస్కో''

పంకజం కళ్ళు మరింత వెడల్పయ్యాయి. తగ్గిన గుండె దడ మళ్లీ మొదలైంది. "నాకా? నాకెందుకమ్మా?'' నీళ్లు నములుతూ అన్నది.

పల్చగా నవ్వింది సువర్చలమ్మ. "ఇవేళ నా పుట్టినరోజే. అందుకని..'' అన్నది.

"ఏంటీ ఇయ్యాల మీ పుట్టినరోజా? నాకు తెల్వనే తెల్వదూ?'' బుగ్గమీద చెయ్యేసుకుని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది.

"ఔను. ఇవేల్టికి నేపుట్టి వందేళ్లయింది తెల్సా?'' సువర్చలమ్మ కళ్లల్లో సన్నటి మెరుపు మెరిసి అంతలోనే మాయమయింది.

"నిజవా?'' చప్పున వంగి సువర్చలమ్మ పాదాలకు దణ్ణం పెట్టింది పంకజం.

"సుఖీభవ. కలకాలం చల్లగా ఉండు'' పంకజం తలమీద చెయ్యి పెట్టి మనసారా దీవించింది సువర్చలమ్మ.

"మీకు సీర గట్టేత్తానుండండి. ఏరుపోర్టుకెల్లినోల్లింక ఒచ్చేత్తారు''

హడావుడిగా లేచి చకచకా చీర మడతలు విప్పి సువర్చలమ్మను వాటేసుకు నిలబెట్టి ఒడుపుగా చీర కట్టి కూర్చోబెట్టి రవిక తొడిగి "అయ్యో నా మతి మండ. మీకు మందులెయ్యడం మరిసేపొయ్యా'' అల్మారా దగ్గరికి దౌడు తీసింది. మంచినీళ్లతో మూడురకాల మాత్రలు మింగించి ఆ తరువాత చిన్న గ్లాసులో రెండు స్పూన్ల టానిక్ తీసి నీళ్లు కలిపి తాగించింది.

సువర్చలమ్మ దిండుమీదకు ఒరగబోతుండగా ఆమె కుడిచేతిని తన అరచేతిలోకి తీసుకుని "హేపీ బార్త్‌డే మామ్మగారూ'' అన్నది నవ్వుతూ.

"ఓసి... ఇంట్లో వున్న అంతమందికీ నా ధ్యాసే లేకపోయినా నువ్వు శుభాకాంక్షలు చెప్తున్నావా?'' సువర్చలమ్మగారి గొంతు మరింత పూడుకుపోగా ఆమె గాజుకళ్లల్లో నీళ్లు చిప్పిల్లి చెంపలమీదుగా జారాయి.

"అయ్యయ్యో... మీరు కంటతడెతన్నారా మామ్మగారూ? పెద్దోరు, మారాజు బతుకు మీది. వూర్కోండమ్మా'' తన ఎదమీది చెంగులాగి సువర్చలమ్మ కళ్లూ, మొహం తుడిచింది పంకజం.

"ఇది ఏడవడంగాదే ఆనందం. నువ్వు నాకు హేపీ బర్త్‌డే చెప్పావుగా?'' పెదవులపైకి నవ్వు తెచ్చుకుంది సువర్చలమ్మ. "పద దేవుడి గదిలోకెళ్లి వందనం చేసుకుందాం'' మంచం పట్టెకు రెండు చేతులూ ఆన్చి లేవబోతున్న ఆమెను చప్పున పట్టుకుంది పంకజం.

"నేతీస్కెల్తాగా రండి'' మామ్మగారి చేతిని తన భుజాల చుట్టూ వేసుకుని గుమ్మం దాటించి పూజ గదివైపు నడిచింది.

అక్కడ దేవుడిముందు వెలుగుతున్న జ్యోతి సువర్చలమ్మగారి కళ్లల్లో తన ప్రతిబింబం చూసుకుంటూ మనసులో దేవుడ్ని ప్రార్థించి చేతులు జోడించింది. "అమ్మగారియ్యాళ పాయసం చేసినారమ్మా. సెసిబాబు వత్తుండారు కదా'' అన్నది పంకజం దేవుడి ముందున్న పాయసం గిన్నెవైపు చేత్తో చూపిస్తూ.

"పాయసమా? అయితే ఇవేల్టికి బాగానే కుదిరిందేవ్'' సంబరంగా అంటూ మునివేళ్లతో కొంచెం పాయసం తీసుకుని కళ్లకద్దుకుని నోట్లో వేసుకుని చప్పరించింది.

తలెత్తడం మూలంగా వెనక్కు తూలి పడబోయిన ఆమెను గబుక్కున వాటేసుకుంది పంకజం.

"రండి గదిలోకెళ్లిపోదాం'' అన్నది.

"నా చెయ్యి కడగాలే'' వేళ్లకంటిన పాయసాన్ని చూసుకుంటూ అన్నది సువర్చలమ్మ.

"గదిలో టబ్బుందిగా ఆడ కడుక్కుందారి రండి'' అంటూ ఆమెను గదిలోకి తీసుకువచ్చి మంచంమీద కూర్చోబెట్టి ఆమె చేయి కడిగింది.

ఆ నాలుగడుగులు నడిచేటప్పటికి ఆయాసం ముంచుకురాగా రొప్పుతూ


## చేతులు కాల్చుకున్న టీచరు

గతంలో ఫారెస్ట్ రేంజర్‌గా పనిచేసిన హాడ్సన్ న్యూయార్క్ దగ్గర్లో లేక్ ప్లేసిడ్‌లో ఎలిమెంటరీ స్కూల్లో టీచరుగా చేరాడు. ఓ రోజు ఐదో క్లాసు పిల్లలకి 19వ శతాబ్దంలో మనుషులు నిప్పులు ఎలా రాజేసేవారో సోదాహరణంగా చూపించాడట. రాపిడితో గన్ పౌడర్ని ముట్టించేసరికి క్లాసులో నిప్పులు, పొగలు వచ్చాయి. పిల్లలకేం కాలేదుగానీ టీచరు మాత్రం చేతులు, ముఖం కాల్చుకుని హాస్పిటల్ పాలయ్యాడు.

## రాజుల విలాసాలు!

ఇంకా రాజరికాలు, రాజుల విలాసాలకి ప్రపంచంలో కొదవ లేదనడానికి ఇటీవల స్వాజీలాండ్‌లో జరిగిన ఓ సంఘటన మంచి ఉదాహరణ. ఆ దేశానికి రాజు మస్వాతి. ఆయన మే నెలాఖరున తన పదకొండవ భార్యని పెళ్లాడాడు. ఇంతలో రాజమాత మరో ఘనకార్యం చేసింది. డిసెంబర్‌లో ఆవిడ గౌరవార్థం రీడ్ డాన్స్ జరిగిందిట. ఆ సందర్భంలో ప్రతి ఏడూ జరిగినట్లే వేలాదిమంది కన్యలు నృత్యం చేసారుట. అప్పుడే ఆ రాజమాత దృష్టి 18 సంవత్సరాల నోథాండోబే మీద పడింది. ఆ అమ్మాయి గత సంవత్సరం మిస్ స్వాజీలాండ్ పోటీలో ఫైనల్స్‌కు చేరుకుంది కూడా. ఇంకేం ఆ చిన్నది రాజమాతకి నచ్చేసిందిట. యధావిధిగా ఆవిడ ఆ పిల్లను తన సుపుత్రుడికి వధువుగా నిర్ణయించేసింది. పదకొండవ భార్యని పెళ్లాడి రెండువారాలు కాకుండానే రాజుగారు 12వ భార్యని పెళ్లాడేసారు.

-తటవర్తి



దిండుమీద వాలిపోయింది సువర్చలమ్మ. మమ్మగారంత నీరసపడడం అమ్మగారు చూస్తే తలంటుపోసినందుకు తనను చీవాట్లు పెడతారేమోనన్న బెదురుతో పంకజం మొహం పాలిపోయింది. 'బగమంతుడా! రచ్చించు' క్యాలెండర్‌మీదున్న దేవుడి ఫోటోకి చేతులెత్తి వేడుకుంది.

"కొత్త చీర వాసన పడలేదే... ఆయాసం. ఆ మాత్ర ఇట్టియ్యి'' రొప్పుతూనే అడిగింది సువర్చలమ్మ. అల్మారాలో వున్న సీసాలోంచి ఒక మాత్ర తీసి పట్టుకొచ్చింది. పంకజం మాత్ర తెచ్చేలోపుగా అయిదారు తుమ్ములు తుమ్మింది సువర్చలమ్మ. ఆమెను లేచి కూర్చోబెట్టి మాత్ర మింగించింది.

"పోనీ ఈ సీర ఇడిసేసి ఇంగోటి కట్టుకుంటే...'' నసిగింది.

"ఇవ్వేళ నా పుట్టినరోజు కదటే. సాయంత్రం దాకా కొత్తబట్టల్లోనే ఉండామని...'' ఎడతెగకుండా వస్తున్న రొప్పు సువర్చలమ్మను మాటాడనివ్వడం లేదు.

"సరే నెమ్మదిగా పడుకోండి మరి. ఈ మాత్రకి నిద్దరట్టుదిగా'' సువర్చలమ్మను జాగ్రత్తగా దిండుపైకి పడుకోబెట్టింది పంకజం.

ఆమె కనురెప్పల చివరలనుంచి జారుతున్న కన్నీటిని తన పైటతో అద్దింది. అయిదు నిముషాల్లో మూగన్నుగా నిద్రలోకి జారుకుంది సువర్చలమ్మ. ఆమె కంఠంవరకు దుప్పటికప్పి భారంగా నిట్టూరుస్తూ అనుకుంది 'ఈ ఇంట్లో ఎన్నో పుట్టింరోజులు జేస్కుంటారు గనంగా. పెద్దావి పుట్టింరోజు కాస్తంత అజ పెట్టుకుంటే ఎంత బాగుండేది? ఆ తల్లి ముచ్చట దీరునుగందా!'

***

దాదాపు ముప్పావుగంట తరువాత మెలకువ వచ్చింది సువర్చలమ్మకు. రెప్పలు మెల్లగా ఎత్తి చుట్టూ దృష్టి సారించింది.

"హలో బామ్మా గుడ్‌మార్నింగ్'' అన్నాడు ఆమె తల దగ్గర కుర్చీ వేసుకుని కూర్చున్న శశికాంత్.

మెడ పైకెత్తి తలాడి దిక్కుకు చూసింది సువర్చలమ్మ.

"విష్ యూ హేపీ హేపీ బర్త్‌డే బామ్మా'' తన చేతిలోవున్న బొకేని సువర్చలమ్మ ప్రక్కనుంచి "మెనీమెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ దిస్ డే'' కుర్చీలోంచి మెరుపులా లేచొచ్చిన శశికాంత్ బామ్మ చేతిని తనచేతిలోకి తీసుకుని మృదువుగా నొక్కుతూ అన్నాడు.

"మా నాయనే. నా పుట్టినరోజు నీకు గుర్తుందా తండ్రీ?'' రెండో చేతిని నీరసంగా ఎత్తి శశికాంత్ తలమీద పెట్టి మెల్లగా వేళ్ళు కదుపుతూ అంది.

"ప్లేన్‌లో అంతా నీ పుట్టినరోజు గురించే అనుకుంటూ వచ్చాను బామ్మా. మన ఫ్యామిలీలో నువ్వు ది గ్రేట్ సెంటినేరియన్‌వి'' బామ్మ నుదుటిమీద సున్నితంగా ముద్దు పెట్టుకున్నాడు శశికాంత్.

"విష్ యూ హేపీ బర్త్‌డే బామ్మా'' ప్లాస్టిక్ గరాటుల్లో అమర్చిన చిన్న బొకేలను పట్టుకు వస్తున్న ఏడేళ్ల త్రిష, ఆరేళ్ల గగన్, ఎనిమిదేళ్ల మురళి ఏకకంఠంతో ఒకేసారి విష్ చేసారు సువర్చలమ్మని.

"నా బంగారుకొండలే. ఎవరు చెప్పారే మీకు నా పుట్టినరోజని?'' మంచం దగ్గరకొచ్చి బొకేలు అందించిన ముగ్గుర్నీ కళ్లారా చూస్తూ సంబరం నిండిన గొంతుతో అడిగింది.

"ప్లేన్ దిగగానే మాకు శశి బాబాయ్ చెప్పేసాడు'' హుషారుగా చెప్పాడు మురళి. చూస్తూ ఉండగానే కొడుకులూ, కోడళ్ళూ, మనవళ్ళూ, మనవరాళ్లూ అంతా వచ్చి సువర్చలమ్మకి ఎడతెరిపి లేకుండా హేపీ బర్త్‌డే చెప్పేస్తుంటే ఆనందంతో పొంగిపోయింది ఆ శతవృద్ధురాలి హృదయం.

ఆమె కళ్లవెంట జారుతున్న ఆనందభాష్పాలను తన కర్చీఫ్‌తో తుడిచాడు అమెరికానుండి కొన్నిగంటల క్రితమే దిగిన మనవడు శశికాంత్.

"సాయంత్రం మనింట్లో గ్రాండ్ పార్టీ అరేంజ్ చేద్దాం బామ్మా. అమెరికాలో అయితే సెంటినీయస్ బర్త్‌డే ఎంతో గ్రేట్‌గా చేస్తారు'' ఉల్లాసంగా అన్నాడు శశికాంత్.

"ఆ.. నాకెందుకురా నాన్నా అవన్నీ'' వణుకుతున్న కంఠంతో అంది సువర్చలమ్మ.


"అదేంటి బామ్మా? సెంచరీ కొట్టింది నువ్వేగా మరి'' జాలీగా చిటికె వేసాడు శశికాంత్.

"నేను వస్తూ దార్లోనే కేక్ ఆర్డర్ చేసాను. సాయంత్రం నాలుగింటికల్లా తెచ్చేస్తారు''

"భలేవాడివిరా బాబూ'' బోసి నోటి నిండా నవ్వింది సువర్చలమ్మ.

ఆ గంట సమయంలోనూ పంకజానికి మామ్మగారి గదివైపు రావడానికి తీరికే చిక్కలేదు. కానీ పనులమీద అటూ ఇటూ తిరుగుతూ వెన్నుమీద కూడా కళ్లున్నట్లు మామ్మగారి గదివైపు చూస్తూనే వుంది. పంకజం గుండె దొంతరలలో సంబరం తెరలు తెరలుగా పొంగుతూంటే ఆమె మనసు మౌనంగా అనుకుంది 'మామ్మగారి ముచ్చట మాబాగా తీరతాంది!' అని.

★



## హిట్ గ్యారంటీ?

తెలుగులో చాలాకాలం పాటు తన అస్థిత్వం కోసం పోరాడిన రవితేజ ఇప్పుడు హిట్ గ్యారంటీ సినిమాల్లో నటిస్తూ నిర్మాతలకి వరంగా మారాడు. తాజా చిత్రం భద్రలో నటించి హిట్ కొట్టిన ఈ నటుడికి రాంగోపాల్‌వర్మ కొత్త చిత్రంలో నటించే అవకాశం లభించింది. 'సర్కార్' చిత్రంతో జనం ముందుకి వచ్చిన వర్మ త్వరలో రవితేజ హీరోగా 'షాక్' చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిసింది. ఈ చిత్రంతో తెలుగులో మళ్ళీ తన సత్తాని నిరూపించుకోవాలని భావిస్తున్నాడు వర్మ. ఆయన కసి చూస్తుంటే అది నిజమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

